# ఆనందాశ్రువులు

### —సత్యవాడ సోదరీమణులు

లలిత నిశ్చలంగా రేడియో ముందు కూర్చుంది. ఆ పాట వినడంలో తన్మయత్వాన్ని అనుభవిస్తోంది. హంసధ్వని రాగం గాయని గళంలో కమనీయంగా సాగుతోంది. "వినాయక నిను వినా బ్రోచుటకు" కొద్దిగా ఆలాపన చేశాక కీర్తన అందుకుంది. 'ఆకాశవాణి'లో వెలువడుతున్న ఆ గానం ప్రతిక్షణం లలితను పుల కాంకితను చేస్తోంది. అబ్బ! ఎంత మధురంగా ఉంది! ఈ గానానికి తను ఒక్కతే శ్రోత కాదు. ఎంతోమంది యిలా రేడియో ముందు కూచుని విని ఆనందిస్తూ ఈ గాన మాధుర్యానికి ముగ్ధులై పోతారు.

పారవశ్యంతో వింటున్న లలిత తంబురా శ్రుతితో సహా నాదం ఆగి ఒక్కసారి నిశ్శబ్దం కావటంతో ఉలిక్కి పడింది.

"కుమారి వసంతలక్ష్మి గానం వింటున్నారు..." లలిత కళ్ళల్లో రవ్వంత గర్వం తొణికిసలాడింది. ఇప్పుడు మరో కీర్తన... "సంగీత జ్ఞానము భక్తివిన సన్మార్గము గలదే మనసా..." గంభీరంగా పలికింది ఎనొన్సర్ కంఠం...

నిజమే... త్యాగరాజస్వామి అన్నట్టు సంగీత జ్ఞానాన్ని మించిన సన్మార్గంలేదు మరి. నాదోపాసనలో తరించటం జన్మ జన్మార్జిత పుణ్యఫలం. తనకు అలా అనిపిస్తుంది. మధుర గానాన్ని విన్నా ఏ వాయిద్యం పైన అంగుళులు నర్తించటం చూచినా తన హృదయం స్పందిస్తూనే ఉంటుంది. సంగీత కళా తపస్సులో సఫలీకృతులైన వాళ్ళు ఆ సాధనలో మునిగి తేలుతున్న వాళ్ళు ఎంత కృతార్థులో అనిపిస్తుంది. తను ఆ మహత్తరమైన వరాన్ని పొందాలని ఎంతగా ఆశించింది?

తొలిసారిగా అమ్మా, నాన్నల ముందు తన కోరిక వ్యక్తం చేసినప్పుడు తనకు పదేళ్ళు దాటలేదు. వింటూనే నాన్న కళ్ళెర్రజేసారు. తన ముఖం చిన్నబోవటం చూసిన అమ్మ "నీకెందుకు లల్లీ, ముందు శ్రద్ధగా చదువుకో, పాట సంగతి తర్వాత..." అనేసింది. తర్వాత అంటే ఎప్పుడు? మరో అయిదేళ్ళు గడిచాయి. అమ్మ చెప్పినట్టు తను శ్రద్ధగా చదువుతూ వచ్చింది. హైస్కూలు చదువు పూర్తిచేసి కాలేజీలో చేరింది.

తను 'సంగీతం నేర్చుకుంటాను' అన్నప్పుడు శ్రద్ధగా చదువుకుంటే తరువాత' అని ఆశపెట్టింది అమ్మ. "నువ్వు బాగా చదువుకుంటున్నావమ్మా, ఇక నుంచి సంగీతం కూడా నేర్పిస్తాను" అని అంటుందని ఎంతగానో ఎదురుచూసింది. కాలం అలానే కరిగిపోతోంది. తను ఎదురుచూడటం వృథా అనిపించి ధైర్యంచేసి మరోసారి అమ్మను అడిగింది. ఈసారీ తనకి చుక్కెదురే. "ఎందుకులే నాన్నగారు సంబంధాలు చూస్తున్నారు. ఎలాగూ ఆ మూడుముళ్ళు పడితే చదువుకే స్వస్తి చెప్పాల్సి వస్తుంది. ఇవుడు సంగీతానికి శ్రీకారం చుట్టడం దండగ." తనకి కోపం వచ్చింది.

"అదేంటమ్మా ఎప్పుడూ ఏదో ఒకటి చెప్తావు! నేను కాలేజి మానేస్తాను. సంగీతమే నేర్చుకుంటాను" చప్పున అనేసింది

"నాన్నకు ఇష్టం ఉండదమ్మా!"

"మరి నీకు?"

"నాకు లేదు, నీకు లేదు. మొండిగా వాదించకు. మీ అత్తలంతా నేర్చుకున్న వాళ్ళే. సంసారంలో పడ్డాక సంగీతం వదిలేయలేదూ! మూన్నాళ్ల ముచ్చటకోసం దేనికి? ఎలాగూ కాలేజీలో చేరావు కనుక పెళ్లి అయ్యేంత వరకు చదువు సాగనీ డిగ్రీ చేతికొస్తే ఉద్యోగం చెయ్యొచ్చు. చదువుకున్న పిల్లలంటే నలుగురూ గౌరవంగా చూస్తారు. పాట పాడుతూ కూర్చుంటే ఏముందే! ఈ ఆలోచనలు కట్టిపెట్టు" అమ్మ విసురుగా వెళ్ళిపోయింది.

తన కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. అమ్మ ఏ ఆలోచనలు కట్టిపెట్టమందో మనసు నిండా అవే సుడులు తిరుగుతున్నాయి. చదువుకుంటేనే గౌరవమా? సంగీతానికి ఆ విలువ లేదా? అసలు తనకి అభిరుచి కలిగినప్పటి నుంచి సంగీతంలో ప్రవేశపెట్టి ఉంటే సంగీత విద్వాంసులలో ఈ పాటికి తనూ ఒకతె అయ్యేది. కచేరీలు చేస్తూ పేరు తెచ్చుకునేది. అత్తలు సంగీతంలో ఏం సాధించారని నాన్నగారికి కోపమట. అక్కయ్యలిద్దరూ తమ డిగ్రీలు ఏం చేసారు—సంసారంలో పడ్డాక! చదువైనా సంగీతమైనా సరస్వతీ కటాక్షమే. పెళ్లయిన తరువాతి సంగతి అప్పుడు చూసుకోవచ్చు. అభిరుచి ఉండాలికాని ఎందులోనైనా ముందుకి పోవచ్చు. పెళ్లి, సంసారం అవరోధం అని ముందుగానే ఎందుకనుకోవాలి? తను ఒక నిర్ణయానికి వచ్చింది. అమ్మా నాన్నలు ఎంత వద్దన్నా వినకుండా సంగీతం నేర్చుకుంటానని పట్టుపట్టింది.

మాష్టారి ఎదురుగా కూర్చుని తంబూర శ్రుతి కలిపి 'స,రి,గ,మ,'లు ప్రారంభించిన రోజు ఎంతపొంగిపోయింది. పెళ్లి చూపులనాడు చంద్రశేఖర్ తన పాటను మెచ్చుకున్నప్పుడు అంతగాను మురిసింది. అప్పుడప్పుడే కీర్తనలు ప్రారంభించారు మాష్టారు. కాస్త బెరుకుగానే పాడినా శేఖర్ మొహంలో ఎంత సంతోషం. ఫరవాలేదు తన సంగీతం మూలపెట్టనక్కరలేదు. 'శేఖర్‌తోనే తన పెళ్లి జరిగితే బావుణ్ను' అనుకుంది. అలానే జరిగి అత్తవారింటికి వచ్చేసింది. శేఖర్ తన కోసం తంబురా కొన్నాడు. తరచు పాడమనేవాడు కూడా. తన గానం ఎంతో కుతూహలంగా వింటాడు. తను అదృష్టవంతురాలే. కాని నేర్చుకోవలసింది ఎంతో మిగిలి వుంది. ఆయనతో చెప్పి తిరిగి ప్రారంభించాలి. ఈ ఊహ తనలో ఉండగానే నెల తప్పింది. తల్లిని అవుతున్నానన్న ఆనందం తనకీ ఉన్నా సంగీత సాధన కుంటుపడుతున్నదన్న బాధ మరోవక్క!

ఓ సాయంత్రం—చాలా కాలం తరువాత సాధనలో లీనమైన తను ఆయన రాకనే గమనించలేదు. సున్నితంగా తన చేతిలో నుంచి తంబురా తీసుకొని "ఎంతసేపట్నుంచి పాడుతున్నావు?" అని అడిగారు. "ప్లీజ్ లల్లీ నువ్వు మన అనురాగ ఫలాన్ని నాకు అందించే వరకు దీన్ని పక్కనపెట్టు. ఎలా అలసి పోయావో చూడు." ఎంతో ప్రేమగా మునివేళ్ళతో ముంగురులు సవరిస్తూ అన్నారు. ఆ మాటలు ఆయన ఎంత ప్రేమగా అన్నా తన మనసుకు కష్టమే కలిగింది. తను కవలలను ప్రసవించటం, వాళ్ళ ఆలన, పాలన చూడటంతోనే క్షణం తీరిక లేకుండా పోయింది. తంబురా చూసినపుడల్లా తనది అయి—కాని, తనకు అందీ—అందని గంధర్వ గానం కోసం తపన పడుతూనే ఉంది. పాపాయిలిద్దరూ కాస్త పెద్దయితే అప్పుడు మళ్ళీ తంబురాని తనదిగా చేసుకోవాలి అనుకుని సరిపెట్టుకుంది.

> లలిత కళలపై అభిరుచి, ఆసక్తి, నేర్చుకోవాలనే తపన అందరికీ ఏర్పడవు. ఏ లలిత కళలోనైనా ప్రావీణ్యం సంపాయించాలనే పట్టుదల గలవారికి, గోరంత ప్రోత్సాహం అందజేస్తే, అదే కొండంత మేలుగా భావించి రాణించడానికి ప్రయత్నిస్తారు. కానీ ఆ ఉత్సాహాన్ని మొగ్గలోనే తుంచివేస్తే, ఆ 'కళా' హృదయం ఎంతగా బాధపడుతుంది? వనితలు ఒక పరిధికే పరిమితమైపోవాలని ఆంక్ష విధించడం ఏ విధంగా న్యాయమౌతుంది?



పావల్ని స్కూల్లో వేయటం, నెల తప్పి తను మగపిల్లాణ్ణి కనటం కూడా జరిగిపోయాయి. కొడుకు పుట్టినందుకు ఆయన తెగ సంబరపడ్డారు. తనకు మాత్రం మనసులో తుల్లో ఏదో వెలితి. రోజంతా పిల్లలతోనే గడిచిపోయేది. పొద్దున్న లేచింది మొదలు వంటింటి పనితో సతమతం కావటమే.

వారిని ఆఫీసుకు, పాపలను స్కూలుకు పంపే వరకు అష్టావధానంలా ఉండేది. ఎలా అయినా పనులన్నీ చక్కబెట్టుకొని బాబు నిద్రపోయే టైములో కాసేపు సాధన చేయాలి అనుకునేది. కుదిరితే కదా? ఎందుకో తనకి సంగీతం పట్ల ఇంత ఆరాటం. పసితనం నుంచి ఈ కళని తనదిగా చేసుకోవాలని ఎంతగా ఆకాంక్షిస్తోంది... ఇక లాభంలేదు. తనకి ఆ యోగం ఉన్నట్లు లేదు. ఏ ఒడిదుడుకులు కడగళ్ళు లేకుండానే జీవితం సాగిపోతున్నా ఈ విషయం తన కళ్ళల్లో నీళ్ళు చిందించేది. అలాంటప్పుడే ఓ మెరుపులాంటి ఆలోచన తళుక్కుమంది. అది అమలులో పెడితే తప్పక తన ఆశయం నెరవేరుతుంది. వారి సహకారం ప్రోత్సాహం తనకు అందితే చాలు. అదెంతపని? అలా అనుకోవడమే తడవుగా తన ఉద్దేశాన్ని భర్తకి చెప్పింది. శేఖర్ అదోలా నవ్వేశాడు. తన ముఖంలోకి వింతగా చూశాడు. "ఇదేమిటి లల్లీ... పాపలకి ట్యూషన్ మాస్టారు, ఇంటి పనికీ బాబుని చూడటానికి ప్రత్యేకంగా ఒక మనిషా! ఇదంతా నీ సంగీతం కొనసాగించటం కోసమే?" వ్యంగ్యం ధ్వనించింది ఆయన కంఠంలో. అతని ధోరణి లలితకు కోపం తెప్పించింది. అయినా లోలోనే అణుచుకుంటూ అతన్ని ప్రసన్నం చేసుకోటానికి ప్రయత్నించింది. "అవునండీ... ఎలా అయినా సంగీత సాధన చేయాలని ఉంది. ఇంటి పనితో పాపలకు చదువు చెప్పటంతో రోజంతా గడిచిపోతోంది. ఇంట్లో ఓ పనిమనిషి ఉంటే, పాపల చదువు సంగతి ఓ మాష్టారు చూసుకుంటే—చిన్నప్పట్నించీ నాలో ఉన్న ఆశయం తీరే అవకాశం వస్తుంది" లలిత కంఠం దైన్యంగా ధ్వనించింది.

శేఖర్‌కి అదేమీ పట్టలేదు. "ఆశయంలేదు. ఏమీలేదు. పొద్దస్తమానం తంబురాముందు పెట్టుక్కూర్చుంటే ఇక అయినట్లే. నేనూ, పిల్లలు మాపాట్లు మేంపడాలి. ఏదో పెళ్లిచూపుల్లో నీపాటకి కాస్తముచ్చట పడ్డానని పెళ్ళికాగానే తంబురాను కొనిపెట్టానని నువ్వు ఆడింది ఆటగా, పాడింది పాటగా సాగుతుంది అనుకోకు. నువ్వు పాడాలని నాకంత వ్యామోహం లేదు. నీధోరణి చూస్తుంటే సంగీతం పాడుతూ భర్త, పిల్లల్ని మరచిపోతావేమో కూడా. ముగ్గురు పిల్లల తల్లివై నీకిదేంబుద్ధి? ఇంకెప్పుడూ ఈ ప్రస్తావన రానీకు". ఉరిమినట్టుగా పలికింది అతనిస్వరం. లలిత మనసు చెదిరిపోయింది. ఇంతవరకు భర్త ఎప్పుడూ అంత కోపాన్ని ప్రదర్శించటం చూడలేదు. ఇక తను ఏం చెప్పినా లాభంలేదని నిట్టూర్చింది.

ఇల్లు ఊడ్చేటప్పుడు రోజూ తంబురాని చూస్తూ బాధపడడంతప్ప ఏమీచేయలేకపోయింది. గీత సునీత సాయంత్రంవేళ ఆటలాడుతూ తోటిపిల్లలతో కలిసి ఒప్పులకుప్ప... చెమ్మచెక్కపాటలు పాడుతుంటే ఓ ఆశ చిగురించింది. పాపలకి బాగా సంగీతం నేర్పించి వాళ్ళు తీయగా, హాయిగా పాడుతుంటే తల్లిగా తను సంతోషించాలి. తనయితే ఇన్ని ఎదురుదెబ్బలుతిన్నది గాని, పాపలవిషయంలో తన కోరిక ఫలించి తీరుతుంది.

మననులో అట్టడుగుపొరల్లో అణిగిన ఆశయం మారాకు వేసింది. వాళ్ళు గొంతెత్తి క్లాను పుస్తకాల్లో పద్యాలు చదివినా, అవి లలితకు నంగీతంలానే వినిపించేది. ఎన్నో ఊహల లతలు. వీళ్ళకి నంగీతంపట్ల గాఢమైన మక్కువ కలిగించాలి. వాళ్ళలో ఆనక్తి కలిగితే తననహ కారం ఎలాగూ వుంటుంది. కనుక పైపైకి వెళ్ళిపోతారు. కచేరీలకి తప్పక తీసుకెళ్ళాలి. రేడియో వినటం వాళ్ళకి అలవాటు చేసెయ్యాలి. 'అమ్మా! నంగీతం నేర్చుకుంటా మమ్మా' అంటూ గోముగా అడుగుతారు ఇంకేముంది? తల్లిగా తను పొందే ఆనందానికి అంతేఉండదు.

అనుకోవడమే తరువుగా ఆ ప్రయత్నంలో పడింది. నంగీత కచేరీలకు వెళదామని నచ్చచెప్పేది. "మా ఫ్రెండ్సంతా సినిమాలకే వెళతారు. ఒక్కరే అలా స్టేజిమీద కూచుని పాడుతుంటే ఏం బావుండదు. బోరుగావుంటుంది" అని ఒకరు అంటే, "సినిమా చూశాక ఆ కథ ఎంచక్కా చెప్పుకోవచ్చు. అలా పాట కచేరిలో కూచుంటే ఏమీ అర్థం కాదు. మొన్న తీసుకెళ్ళవు కదా! ఏం బాగుంది. అబ్బ విసుగొచ్చింది." అని మరొకరు." ఇప్పుడేవీ అర్థం కానట్లే ఉన్నా మీరు నేర్చుకుంటే ఒక్కక్షణం కూడా వదలరు నంగీతాన్ని. నేను చెప్తాను ఎంచక్కా నేర్చుకోండి"

తను ఏంచెప్పినా వాళ్లు అది చెవినపెట్టలేదు. నయాన భయాన తను నేర్పినా న,రి,గ,మలు దాటలేదు వాళ్లు. పిల్లల విషయంలోనూ నిరాశ ఎదురయ్యేనరికి ఆమె మనను చివికిపోయింది.

ఇక తప్పదు. తనలో మాటి మాటికీ రెక్కలు విప్పుకొంటున్న ఈ ఆశయానికి నమాధికట్టక చేయగలిగింది వేరే ఏమీ లేదు... లలిత మనను ఆవేదనతో బరువెక్కింది.

ఓ సాయంత్రం చంద్రశేఖర్ లలితతో 'నేనో మంచి మాట చెప్పాలని అనుకుంటున్నాను' అన్నాడు. ఏమిటన్నట్టు ప్రశ్నార్థకంగా చూసి ఆలోచనలో పడింది 'ఇపుడు తన మనను అర్థమై ఉంటుంది అతనికి. నీ ఇష్టం వచ్చినట్లే చేద్దాం' అంటే ఇంకేముంది? తన తంబురాకి చైతన్యం? అంతలోనే శేఖర్ అన్నాడు. "మా స్నేహితుడు ఒకాయనకి తన నంస్థలో నీకొక క్లర్క్ పోస్టు ఇప్పిస్తానని ఆఫీసుకి ఫోన్‌చేసి మరీ చెప్పాడు. ఇంటర్వ్యూ అదీ లాంఛన ప్రాయంగా జరిగినా ఆ పోస్టు నీదే."

తన అంచనా తారుమారు అయ్యేనరికి లలిత ముఖం వివర్ణమైంది. "అలా తెల్లబోతావేం? నేనెప్పట్నుంచో వాడితో అంటూనే ఉన్నా—మీ కంపెనీలో ఏదైనా ఖాళీ వస్తే మా లలితకే ఇవ్వాలి నుమా' అని. నీకిష్టం లేదంటే చెప్పెయ్" నొసలు చిట్లించాడు. ఆయన ప్రేమ మాటున ఎంత స్వార్థం. తను గాన కళ అభివృద్ధి చేనుకుంటానంటే నంసారం ఏం కావాలి? అని ప్రశ్నించాడు. ఇప్పుడు తన ఉద్యోగపు బాధ్యతలు నిర్వర్తిస్తే ఫర్వాలేదన్నమాట. డబ్బు చేతికొచ్చే పని అయితే ఆయన మనన్సు ఇట్టే అంగీకరిస్తుందన్నమాట.

మనను ఎంతటి అలజడికి గురి అవుతున్నా పెదవులు మారాడలేదు. శేఖరే ప్రనన్న వదనుడై తిరిగి అన్నాడు. "చూడు లల్లీ... పిల్లలు పెద్దవాళ్ళవుతున్నారు. వాళ్ళతో పాటు ఖర్చులు పెరుగుతున్నాయి. నా ఒక్కడి నంపాదన మనకి పూర్తి నుఖ శాంతులు ఇవ్వలేదని అనిపించి ఈ నిర్ణయం తీసుకున్నాను" అభ్యర్థిస్తున్నట్లుగా లలిత రెండు చేతులు పట్టుకున్నాడు. నరేనని తల ఊపటం తప్ప బదులు చెప్పలేకపోయింది.

ఇంటా బయటా పనిలో మునిగి తేలుతున్న భార్య ప్రతిరోజు అలనటగానే కనిపించేదతనికి. "సారీ! లల్లీ నిన్ను బాగాశ్రమ పెడుతున్నాను. ఇంట్లో కాస్త నహాయపడేందుకు ఎవర్నయినా ఓ మనిషి కుదిరితే పెట్టుకో" అనేవాడు.

ఆ రోజు ఆదివారం. అందరికీ సెలవు కావటంతో ఊరికి కాస్త దూరంగా ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లారు. చిన్నకొండపై కోవెల కావటంతో హుషారుగా చేతులు పట్టుకుని మెట్లెక్కుతున్నారు పిల్లలు. ఆయన తన ఆఫీసు విషయాలేవో చెప్తున్నారు. చాలా కాలం తరువాత ఇలా భర్తతో, పిల్లలతో బయటికి వచ్చింది తను. తనకి ఎందుకో తెలియని ఉత్సాహంగా ఉంది. భగవత్ దర్శనం చేసుకొని తిరిగి వస్తున్న లలిత తనపై ఎవరో మంత్రజలం జల్లినట్టు అలానే నిలబడిపోయింది. చెవులలో ఎవరో అమృతం చిలకరిస్తున్నారు. మనను నిండా ఏదో దివ్యానుభూతి. ఆ అనుభూతిలో నుంచి తను తేరుకోక ముందే ఆస్వాదిస్తున్న ఆ తీయని పాట చేరువకు వచ్చింది. పాట పాడుతున్న ఆ అమ్మాయిని రెప్పార్పటం మరచిపోయినట్టు చూస్తోంది. "ఇదేమిటి లలితా! బిచ్చగత్తె వైపు పిచ్చిదానిలా చూస్తావ్?" భర్త మాటకి వాస్తవంలోకి వచ్చింది. మరీ పరిశీలనగా ఆ అమ్మాయిని చూడసాగింది. ఎంత చక్కగా పాడింది? ఏ నంగీతం తెలియకపోయినా, శ్రుతి చక్కగా, కర్ణపేయంగా ఉందనుకుంది. బ్రతుకు గడవక బిచ్చమెత్తుకుంటోందేమో. ఇంత తీయని గొంతుకు గానశిక్షణ అందితే? ఆ అమ్మాయితో మాటలు కలిపింది. అయిదు నిమిషాల్లో ఆ అమ్మాయి కుటుంబ విషయాలు అన్నీ కనుక్కొని ఆయనను ఒప్పించి పనిపిల్ల స్థానంలో తనతో తెచ్చేనుకుంది. తన అంతర్యాన్ని బయట పడనివ్వలేదు.

వారంరోజులకే లక్ష్మి ఇంట్లో అందరి అవనరాలు తీరుస్తూ అందరికీ తలలో నాలుకయిపోయింది. లక్ష్మిలోని చురుకుపాలు ఎక్కువే అని గ్రహించాక మరీ ఆనందం కలిగింది. ఆ రోజు బిచ్చగత్తె లక్ష్మికి ఇప్పటి ఈ లక్ష్మికి పోలికేలేదు. చెప్పినపని, చెప్పనిపని చిటికెలో చేసేసి పిల్లలతో కబుర్లు చెబుతూ హుషారుగా ఉంటోంది. లక్ష్మిని తన ఇంటికి తీసుకొచ్చిన పదిరోజులకే ఇంటి దగ్గరే ఉన్న నంగీత పాఠశాలకు పంపటం మొదలుపెట్టింది. తను ఆఫీను నుంచి వచ్చాక ఓ గంట నేర్పుకునివచ్చేది. తను వాత్సల్యం అనే జలాన్ని పోసి కరుణ అనే పందిరి అందించి పెంచుతున్న లత చిగుళ్ళు వేస్తుంటే హృదయం పులకించిపోయింది. నరళీజంట, పిల్లారిగీతాలు, జతిస్వరాలు, వర్ణాలు ఇలా ఒక్కొక్క మెట్టే లక్ష్మి పైకి వెళుతుంటే తనలో నిక్షిప్తమైపోయిన కోరిక కొత్తరేకులు విచ్చుకుంది.

"మొత్తానికి గట్టిదానివే లల్లీ. నీ పట్టుదల గమ్మత్తుగా నెరవేర్చుకున్నావు కదూ! నీ పెంపుడుకూతురు కచేరీ స్థాయికి ఎదిగిందటగా" కొంటెగా చూస్తూ అన్నాడు శేఖర్. "ఇందులో పట్టుదల ఏముందండీ... ఆ పిల్లకు భగవంతుడు స్వరమాధుర్యాన్ని యిచ్చాడు. నాలో నంగీతం కోనం మథనపడే మనన్సు తొలిసారి ఆ స్వరం వినగానే మేల్కొంది. ఆ అమ్మాయిని మనం ఊరికే పోషించలేదుగా!"

"అబ్బ! అదికాదు... నిజంగా నీకు ఇంత ఆరాధన ఉందని అప్పట్లో నాకు తెలీలేదు. తెలిసుంటే నీ గాన ప్రవాహానికి అంత నిర్దాక్షిణ్యంగా ఆనకట్టవేసి ఉండేవాణ్ణి కాదు" లలిత రెండు చేతులూ పట్టుకుని గద్గదస్వరంతో అన్నాడు శేఖర్.

లక్ష్మి పనిపిల్ల అన్నమాట అందరూ మర్చిపోయారు. తొలిసారి కచేరికి ఆ నభ వారు పేరడిగితే తన కిష్టమైన వసంతరాగం లక్ష్మిపేరు ముందు కలిపి వసంతలక్ష్మిని చేసింది.

నాలుగేళ్ళు తిరిగేనరికి వసంత తన అవిరళ కృషితో గాయనిగా గుర్తింపు తెచ్చుకుంది. ఈ రోజుతో రేడియోలో కచ్చేరిచేసే స్థాయికి ఎదిగింది. తలుచుకుంటుంటే తన నంబరం అంబరాన్ని తాకుతోంది.

"అమ్మా! ఎలాపాడాను?" వసంతలక్ష్మి లలిత ఎదురుగా నిలబడింది. లలిత హృదయంలో ఆనందతరంగాలు ఉవ్వెత్తునలేచాయి. ప్రేమగా చేతులు చాచి వసంతను దగ్గరకు తీసుకుంది. "ఎలా అని అడుగుతావా తల్లీ! నీ పాట వింటూ మైమరచిపోయాను. నా బంగారు తల్లీ" అంటూ బుగ్గన ముద్దు పెట్టుకుంది— "ఇదేనమ్మా ఈ తల్లి బిడ్డకిచ్చే బహుమానం." అంటూ.

"అంతమాట అనకమ్మా! నేనొక అనాథని. నువ్వు చేరదీసి ఉండకపోతే ప్రతి వారిచేత ఛీత్కారాలు పొందుతూ అడుక్కుతినే అమ్మాయిగా తయారయ్యేది నాబ్రతుకు. చేరదీసి ఇంతదాన్ని చేశావు. నీఋణం తీర్చుకోలేనమ్మా. నన్ను పాదాభివందనం చేయనీ. నంఘంలో నాకో గౌరవ స్థానం కల్పించి నన్ను మనిషిని చేసిన దేవతవమ్మా నువ్వు." లలిత కాళ్ళను చుట్టేసింది వసంతలక్ష్మి.

"నేను పొందలేని కళ నీలో ప్రతిఫలించింది. ఏ దేవతలో నాకు అనుగ్రహించిన వరానివి నువ్వు. ఇప్పుడు నాలో కలిగిన ఆత్మనంతృప్తి గురించి చెప్పడానికి భాష లేదమ్మా" అంటూ వసంత తల నిమిరి లేవదీసి హృదయానికి హత్తుకుంది. ఒకరినొకరు ఆలింగనం చేసుకున్న ఆ నిమిషాన ఎవరి మనోభావాలు వారి హృదయాన్ని బరువెక్కిస్తుంటే ఇద్దరి కళ్ళ నుంచీ ఆనందాశ్రువులు జారాయి! □